


# కరపత్రం

SINCE 2014

మంగళవారం డిసెంబర్ 23 2025 | సంపుటి : 2 | సంచిక : 79 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4





## ఈనెల 29 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

**హైదరాబాద్:**
పంచాయతీ ఎన్నికల ఫలితాలపై మంత్రులను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. 3 గంటలపాటు మంత్రులతో సీఎం సమావేశం సాగింది. జడ్పీటీసీ, ఎంపీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ ఇదే ఉత్సాహం చూపాలని రేవంత్ అన్నారు. అన్ని జడ్పీ పీఠాలను క్లీన్‌స్వీప్ చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని రేవంత్ అన్నారు. అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని సమావేశంలో తీర్మానం చేశారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్ పై సమావేశంలో చర్చ జరిగింది.మంత్రుల సమావేశంలో జీహెచ్ఎంసీలో మున్సిపాలిటీల విలీనంపై చర్చ జరిగింది. డివిజన్ల ఏర్పాటుపై మంత్రులకు సీఎం రేవంత్ వివరించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులదే బాధ్యతన్న రేవంత్.. సర్పంచ్ ఎన్నికల్లో ప్రభుత్వానికి ప్రజల పూర్తి మద్దతు లభించిందన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కొందరు కొన్ని పొరపాట్లు చేశారని.. వాటిని ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పునరావృత్తం కాకుండా చూసుకోవాలంటూ హెచ్చరించారు.

## కెసిఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే..
## రేవంత్ స్ట్రీట్ రౌడీలా మాట్లాడారు

- ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అపసోపాలు
- హామీలపై మాయ మాటలు చెబితే ఎలా
- ఉత్తమ్‌కు విషయ పరిజ్ఞానం లేదు
- మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్,డిసెంబరు 22 :**
రేవంత్ రెడ్డికి నీతి జాతి లేదని, ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో కూడా తెలియనది, రేవంత్ రెడ్డి... రేపు ఏ పార్టీలో ఉంటాడో తెలియదని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీ మాదిరి మాట్లాడారని విమర్శించారు. త్యాగాల చరిత్ర తమది అని.. వెన్నుపోటుకు మారు పేరు రేవంత్ రెడ్డి అని కామెంట్స్ చేశారు. సంకుచిత, మరగుజ్జు మనస్తత్వంతో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను తెలంగాణ ద్రోహిగా కేసీఆర్ ప్రజల ముందు నిలబెట్టారని అన్నారు. కేసీఆర్ ప్రజల పక్షాన ప్రశ్నిస్తే.. సీఎం, నీళ్ళ మంత్రికి ఎందుకంత నొప్పి అని నిలదీశారు. ఎవరి ఒత్తిడితో నీటి వాటాను తగ్గించుకున్నారని ప్రశ్నించారు. 45 టీఎంసీలకు.. మంత్రి ఉత్తమ్ స్వయంగా తన దస్తూరితో కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఉత్తర కుమారుడిలా మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అనుభవమంతా దోపిడికి, లూటీకి పనికొస్తుం దంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఆదివారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన మాటలపై రేవంత్ రెడ్డి చిట్‌చాట్‌లో స్పందించిన తీరును బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తప్పుపట్టారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ ఒక స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ రెడ్డి స్ట్రీట్ రౌడీలా మాట్లాడారని విమర్శించారు. ఓ గల్లీ రౌడీ మాటల్లా, ఓ గూండా మాటల్లా రేవంత్‌రెడ్డి మాటలు ఉన్నాయని విమర్శించారు. తెలంగాణకు ఒక నొక్కుపడనియ్యను అని కేసీఆర్ చాలా గొప్పగా మాట్లాడారని, ఆ మాటతో సీఎం రేవంత్‌రెడ్డికి, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వచ్చిన నొప్పి ఏమిటో అర్థం కావడం లేదని హరీశ్ రావు అన్నారు. తప్పు చేసింద్రు కాబట్టే వాళ్లకు నొప్పి కలుగుతున్నదని వ్యాఖ్యానించారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిన్న ఉత్తరకుమారుడిగా తేలిపోయారని ఎద్దేవా చేశారు. ఆసరా పింఛన్‌లను రూ.4 వేలకు పెంచుతామని ఎందుకు పెంచలేదని కేసీఆర్ ప్రశ్నించారని, దానికి మీరు ఎందుకు సమాధానం చెప్పలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉన్నదని, నిధులు ఎలా సమీకరించాలో, ప్రజలకు ఎలా ఇవ్వాలో బాగా తెలుసని ఎన్నికల ముందు చెప్పింద్రు కదా.. ఇప్పుడు ఏమైంది మీ అనుభవం అని హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. మీ అనుభవం అంతా దోపిడీలకు, కమిషన్‌లకు, వాటాలకు, లూటీలకే సరిపోయిందా..? అని ప్రశ్నించారు.

మిగతాది 2లో

## గ్లోబల్ సమ్మిట్‌తో పెరిగిన ప్రతిష్ట

- అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు ఇమేజ్
- సమ్మిట్ ద్వారా 5లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు
- ఎంఓయూలపై కెసిఆర్ చులకనగా మాట్లాడితే ఎలా
- మీ హయాంలో ఎంవోయూలపై పెట్టుబడులే లేవు
- కెసిఆర్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన మంత్రి శ్రీధర్ బాబు



2 లో

**హైదరాబాద్,డిసెంబర్22 :**
తెలంగాణ వేదికగా జరిగిన గ్లోబల్ సమ్మిట్ అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రతిష్టను పెంచిందని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు ఇప్పుడు తెలంగాణ వైపు ఆసక్తిగా చూస్తున్నారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సమ్మిట్ విజయంపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రానికి పెట్టుబడులు, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడం కేసీఆర్‌కు ఇష్టం లేనట్లు ఆయన మాటలు ఉన్నాయని మంత్రి మండిపడ్డారు. ఈ సమ్మిట్ ద్వారా 5 లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులకు సంబంధించి ఎంఓయూలు జరిగాయని, వీటిని కేసీఆర్ చాలా తేలికగా మాట్లాడటం తగదని శ్రీధర్ బాబు అన్నారు. 'కేసీఆర్ హయాంలోనూ అనేక ఒప్పందాలు జరిగాయి, కానీ అన్నీ కార్యరూపం దాల్చలేదు. మేము వాటి గురించి ఎప్పుడూ రచ్చ చేయలేదు.



2 లో

## బెల్టు షాపుల బెల్ట్ తీయండి

- ఆదాయం కాదు..ప్రజల ఆరోగ్యం ముఖ్యం
- అధికారులతో సిఎం చంద్రబాబు

**అమరావతి,డిసెంబరు 22 :**
లిక్కర్ ఆదాయం కన్నా ప్రజల ఆరోగ్యం ముఖ్యమని, బెల్టు షాపుల ఊసే లేకుండా చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. బెల్టు షాపులపై చంద్రబాబు నాయుడు స్పెషల్ ఫోకస్ పెట్టారు.



## రాయలసీమను రతనాల సమీా చేస్తానని అనలేదా?

- నీటి హక్కులపై దోబూచిలాడిందే కెసిఆర్
- మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్,డిసెంబరు 22 :**
బీఆర్ఎస్ బలహీనమైందని కేసీఆర్‌కు అర్థమైందని.. పార్టీని కాపాడుకోవడానికే మాజీ సీఎం బయటకు వచ్చారని మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యలు చేశారు. కెటిఆర్‌తో లాభం లేదని తెలుసుకున్నాడని ఎద్దేవా చేశారు. సోమవారం నాడు మాట్లాడుతూ... కొడుకు, అల్లుడు వల్ల పార్టీ దిగజారుతోందని కేసీఆర్ భావించారని తెలిపారు. పాలమూరు ప్రాజెక్టులను కాంగ్రెస్ పట్టించుకోవడం లేదనేది అబద్ధమన్నారు.

2లో..



## తెలంగాణ పంచాయితీలు
## దేశానికి ఆదర్శం

- ఆ ఘనత తొలి సిఎం కెసిఆర్‌దే
- నెమ్మికల్ గ్రామ సర్పంచ్ ప్రమాణస్వీకారం
- కార్యక్రమంలో మాజీమంత్రి జగదీశ్ రెడ్డి వ్యాఖ్య

**సూర్యాపేట,డిసెంబర్ 25 :**
తెలంగాణ గ్రామపంచాయతీలు యావత్ దేశానికే ఆదర్శమని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. ఆ ఘనత ముమ్మాటికీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని అన్నారు. గత ఉమ్మడి పాలనలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోని గ్రామాలు.. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అన్ని గ్రామాల రూపురేఖలు మార్చుకున్నామని గుర్తుచేశారు. సూర్యాపేట నియోజకవర్గం లోని ఆత్మకూర్ (ఎస్) మండలం నెమ్మికల్ గ్రామ సర్పంచ్ ప్రమాణస్వీకారం వేడుకకు జగదీశ్‌రెడ్డి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లను సత్కరించారు.




## కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

- మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపండి
- రూ. లక్షల కోట్లు అప్పులు చేసి ఎదురుదాడా?
- పాలమూరు -రంగారెడ్డిని ఎందుకు పండపెట్టారు
- ఇవన్ఈన చేసినందుకు సిగ్గుతో తలదించుకోవాలి
- పెద్దపల్లి జిల్లాలో కూలిన చెక్‌డ్యామ్‌లు పరిశీలన
- కెసిఆర్ తీరుపై తీవ్ర పదజాలంతో ఉత్తమ్ విమర్శలు

**పెద్దపల్లి,డిసెంబర్ 22 :**
కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ. లక్షల కోట్లు అప్పులు చేసిన వారు ఇప్పుడు మళ్లీ రంకెలు వేస్తున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ చేసి.. నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపి.. సిగ్గుతో తలదించుకోవాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఐదేళ్లలో వాడుకున్న నీరు 70, 80 టీఎంసీలే. రూ.1.80 లక్షల కోట్ల ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్ఎస్ ఘనత. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు అనేది పదేళ్లకు అంగీకరించారు.

2లో..




2లో..

## యువతకు వేదికగా జనసేన
## 'పదవి- బాధ్యత' సమావేశంలో పవన్



## జనవరి13 నుంచి
## కైట్ ఫెస్టివల్

- ఫెస్టివల్ ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష
- పునరుద్ధరించిన చెరువుల వద్ద ఉత్సవాలకు సూచన

2లో..

## కెటిఆర్‌ను ఎలా ఫుట్‌బాల్ ఆడాలో రేవంత్‌కు తెలుసు

- కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ సీతక్క



**హైదరాబాద్,డిసెంబరు 22 :**
ఫుట్ బాల్ ఆడుకోవడం సిఎం రేవంత్‌కు బాగా తెలుసని, కెటిఆర్‌ను ఎలా ఫుట్ బాల్ ఆడుకోవాలో అలా ఆడుకుంటాడని కెటిఆర్‌ను ఉద్దేశించి మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను ఫుట్‌బాల్ ఆడుకుంటామన్న కెటిఆర్ వ్యాఖ్యలపై సీతక్క ఘాటుగా స్పందించారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం డిసెంబర్ 23 2025

## తెలంగాణ పంచాయితీలు దేశానికి ఆదర్శం

మొదటి పేజీ తరువాయి
ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో పదేండ్లు ఎనలేని అభివృద్ధి సాధించుకున్నామని తెలిపారు. దేశంలోనే అభివృద్ధి చెందిన గ్రామాల్లో మొదటి పది తెలంగాణ గ్రామాలే ఉన్నాయని.. మొదటి 20 గ్రామాల వారీగా చూసిన 19 స్థానాలను తెలంగాణ గ్రామాలే కైవసం చేసుకున్నాయని పేర్కొన్నారు. అంతటి ఘన చరిత్ర కేసీఆర్ పాలనకే సాధ్యమైందని పేర్కొన్నారు. ప్లలె ప్రకృతి వనాలతో పచ్చదనం పెంచుకున్నామని.. వాటి సంరక్షణకై ప్రతి గ్రామంలో వాటర్ ట్యాంకర్
ఏర్పాటు చేసుకున్నామని జగదీశ్ రెడ్డి తెలిపారు. మిషన్ భగీరథ ట్యాంకుల ద్వారా మంచినీటి సమస్య తీర్చామని, గ్రామానికో ట్రాక్టర్, వైకుంఠధామాలు, రోడ్లు ఇలా గ్రామానికి కావలసిన సౌకర్యాలు అన్ని పూర్తి చేసుకున్నామని పేర్కొన్నారు. ఇన్ని సౌకర్యాలు ఉన్న గ్రామాలు దేశంలోనే మరెక్కడా లేవని.. అందుకే మన తెలంగాణ గ్రామాలు అభివృద్ధిలో నెంబర్ వన్ గా నిలిచాయని స్పష్టం చేశారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు తప్ప.. గ్రామాలను ఐక్యతతో అభివృద్ధి చేసుకుందామని జగదీశ్ రెడ్డి సూచించారు. ఇదే కేసీఆర్ నేర్పిన అభివృద్ధి మంత్రం.. ఈ మార్గంలోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. అంతా ఐక్యతతో కలిసి గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడపాలని పిలుపునిచ్చారు

## జనవరి13 నుంచి కైట్ ఫెస్టివల్

మొదటి పేజీ తరువాయి
సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలో వచ్చే నెల 13వ తేదీ నుంచి కైట్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. దీని ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ వాతావరణానికి తగిన విధంగా హైదరాబాద్ నగరపు సాంస్కృతిక వైభవం ప్రతిబింబించేలా కైట్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కైట్ ఫెస్టివల్ కు ప్రత్యేక గుర్తింపు, విస్తృత ప్రచారం కల్పించేలా సరైన పేరు, ప్రత్యేక బ్రాండింగ్, ఆకర్షణీయమైన లోగోను రూపొందించాలని సంబంధిత శాఖలను ఆయన ఆదేశించారు. హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువుల వద్ద ఈ కైట్ ఫెస్టివల్ ను నిర్వహించాలని గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షను సిఎస్ తెలిపారు. దీని ద్వారా నగరంలోని నీటి వనరుల పునరుద్ధరణలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడం లక్ష్యమని ఆయన అన్నారు. గుర్తించిన ప్రదేశాల్లో కైట్ ఫెస్టివల్ కు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించి సమన్వయం చేయడానికి జిహెచ్ఎంసి హెచ్ఎండిఎ , హైడ్రా తరఫున ఒక్కొక్క ప్రత్యేక అధికారిని నియమించాలని ఆయన ఆదేశించారు. జనవరి మొదటి వారం నుంచి మంత్రులు పునరుద్ధరించబడిన చెరువులను సందర్శించి ఏర్పాట్లను సమీక్షిస్తారని ఆయన తెలిపారు. మావేశంలో హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ నగరవ్యాప్తంగా హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువులపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. నీటి నిల్వ సామర్థ్యం పెంపు, పర్యావరణ స్థిరత్వం , ప్రజాప్రయోజనాల కోసం చేపట్టిన పునరుద్ధరణ పనులను వివరించారు.

## కెటిఆర్‌ను ఎలా ఫుట్‌బాల్ ఆడాలో రేవంత్‌కు తెలుసు

మొదటి పేజీ తరువాయి
సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు ఎప్పుడో బీఆర్ఎస్‌ను ఫుట్‌బాల్ ఆడుకున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రపంచ ఆటగాడితోనే ఫుట్‌బాల్ ఆడినట్లు తెలిపారు. కేటీఆర్‌తో ఫుట్‌బాల్ ఎట్లా ఆడాలో సీఎం రేవంత్ రెడ్డికి తెలుసన్నారు. అధికారం పోయిందని అక్కసుతో హరీష్ రావు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హరీష్ రావుకు మించి తప్పుడు కూతలు, తప్పుడు మాటలు, గ్లోబల్ ప్రచారం ఎవరు చేయరని విమర్శించారు. అధికారం పోయాక ఎవరో వాళ్ళ ఇంట్లో పడి గుంజుకున్నట్టుగా ఫీలై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ॒÷ర్ అయ్యారు. ప్రజలు బీఆర్ఎస్‌కు 10 సంవత్సరాలు అవకాశం ఇచ్చారని.. సరిగా పని చేయకపోతే ప్రజలు అధికారం నుంచి దింపేశారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారన్నారు. కాంగ్రెస్ మంచిగా పని చేయనప్పుడు కాంగ్రెస్‌ను కూడా దించుతారని అన్నారు. కవితకు జవాబు చెప్పలేక కాంగ్రెస్ పార్టీ మీద పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలతో తాము పాజిటివ్ దృక్పథంతో ఉంటామని స్పష్టం చేశారు. తప్పుడు మాటలు మాట్లాడితే ఫుట్‌బాల్ ఆడుకుంటామని మంత్రి సీతక్క హెచ్చరించారు.

## బెల్టు షాపుల బెల్ట్ తీయండి

మొదటి పేజీ తరువాయి
ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులతో సోమవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. ఆదాయం కాదని.. ఆరోగ్యకరమైన వృద్ధి సాధించాలని వ్యాఖ్యానించారు. లాటరీ విధానం, రిటైలర్ మార్జిన్ పెంపుపై పున:పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ మద్యం బాటిల్ పైనా ప్రత్యేక గుర్తింపు నెంబర్ ఉండాలని స్పష్టం చేశారు. బెల్టు షాపుల నియంత్రణకు హర్యానా మోడల్‌పై అధ్యయనం చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు.. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుని ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కె. శంకరరావు కలిశారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో చట్టం చేసి గవర్నర్ ఆమోదానికి పంపించారని ప్రస్తావించారు. ఏపీలో కూడా బీసీలకు స్థానిక సంస్థల్లో వారి జనాభా ధామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. తమ విజ్ఞప్తి పట్ల సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారని శంకరరావు పేర్కొన్నారు.

## కెసిఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే..

మొదటి పేజీ తరువాయి
'బీఆర్ఎస్ హయాంలో ఆటో డ్రైవర్‌కు ఫోన్ చేస్తే యూరియా బస్తాలు తెచ్చి ఇంట్లో వేసి వెళ్లేవారని, ఇప్పుడు చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి వచ్చిందని, యాప్‌లు, మ్యాప్‌లతో రైతులను ఎందుకు గోసపెడుతున్నరని కేసీఆర్ ప్రశ్నించారు. దానికి మీ సమాధానం ఏదీ అని హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్ నగర శ్రేయస్సు కోసం తాము పార్మాసిటీ కోసం కేటాయించిన స్థలంలో ఇప్పుడు ఫ్యూచర్ సిటీ ఎందుకు అంటున్నారని కేసీఆర్ అడిగిన ప్రశ్నకు సీఎం నుంచి సమాధానం లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. కేసీఆర్ రాష్ట్ర ప్రయోజనాల గురించి, హైదరాబాద్ శ్రేయస్సు గురించి మాట్లాడితే.. రేవంత్ రెడ్డి అంతా సొల్లు మాట్లాడారని
విమర్శించారు. 'కేసీఆర్ హయాంలో ఆర్థిక అరాచకత్వం సాగింది' అన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలపై కూడా మాజీ మంత్రి మండిపడ్డారు. ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో నువ్వు ఆహ్వానించిన ప్రముఖులే తెలంగాణ ఆర్థిక ప్రగతిని కొనియాడారని హరీశ్‌రావు గుర్తుచేశారు. బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్, ఆర్బీఐ గవర్నర్ సుబ్బారావు మాట్లాడిన మాటలను రేవంత్ రెడ్డి ఒకసారి వీడియో పెట్టుకుని చూడాలని సూచించారు. కొత్త రాష్ట్రమైనా తెలంగాణ అద్భుతమైన ఆర్థిక ప్రగతిని సాధించిందని, మూడు రెట్ల జీఎస్‌డీపీని సాధించిందని, మూడు రెట్ల తలసరి ఆదాయం పెరిగిందని వారు కేసీఆర్ పాలనను మెచ్చుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ఎమ్మెల్యేను కొంటూ రూ.50 లక్షలతో పట్టపగలు దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని అన్నారు. రూ.50 కోట్లకు రేవంత్ పీసీసీ పదవి కొనుకున్నాడని కోమటిరెడ్డి వెంకటరెడ్డే చెప్పారని గుర్తుచేశారు. రేవంత్‌కు ఒక స్టాండ్, సిద్ధాంతం, పద్ధతి లేదన్నారు. ధాన్యం, డాక్టర్ల ఉత్పత్తిలో తెలంగాణను నంబర్ వన్ చేసిందే కేసీఆర్ అని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఇప్పుడైనా ప్రిపేర్ అయ్యి ప్రెస్‌మీట్స్ నిర్వహించాలని ఎద్దేవా చేశారు. నీళ్ళ మంత్రి ఉత్తమ్‌కు సగం సగం నాలెడ్జ్ మాత్రమే ఉందంటూ మాజీ మంత్రి హరీష్ రావు కామెంట్స్ చేశారు.

## రాయలసీమను రతనాల సమీా చేస్తానని అనలేదా?

మొదటి పేజీ తరువాయి
కేసీఆర్ ముందు చేసే పని వెనక, వెనక చేసే పని ముందు చేశారని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఇరిగేషన్ కోసం కాదు తాగునీటి కోసమే అని.. సుప్రీం కోర్టులో కేసీఆర్ ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు. పదేళ్ల పాటు ఈ ప్రాజెక్టును పక్కన పెట్టారని, దీనికి సమాధానం చెప్పాలన్నారు. కేసీఆర్ నీళ్ల విషయంలో అనేక తప్పిదాలు చేశారని మండిపడ్డారు. తెలంగాణ నీటి హక్కులను వాడుకోవడంలో కేసీఆర్ విఫలమయ్యారన్నారు. బీజేపీ ప్రతి అడుగులో బీఆర్ఎస్ తోడుగా ఉందని ఆరోపించారు. జగన్ దగ్గరకు వెళ్ళి రాయలసీమను రతనాల సీమగా చేస్తానని కేసీఆర్ అన్నారని.. నీటి హక్కులను సాధించకపోవడంలో వైఫల్యం కేసీఆర్ దే అని వ్యాఖ్యలు చేశారు. పాలమూరు ప్రాజెక్టులపై ప్రేమ ఉన్నట్టు కేసీఆర్ నటిస్తున్నారని మంత్రి విమర్శలు గుప్పించారు.
యూరియాపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందిస్తూ.. యూరియా కొరతకు కేంద్రమే కారణమన్నారు. సప్లయ్ లేనప్పుడు డిమాండ్ ఎక్కువ అవుతుందని తెలిపారు. ఉన్న యూరియాను సక్రమంగా ఇవ్వాలనుకోవడం తమ తప్పా అని ప్రశ్నించారు. రైతులు లైన్లో ఉండడం చూడలేకనే
ప్రత్యామ్నాయ వ్యవస్థ తెస్తున్నామన్నారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ఎందుకు తెరిపించలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన చారిత్రక తప్పిదాలపై అబద్దాలు ఆపాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యం నుండి కృష్ణా జలాల పంపకాల వరకు బీఆర్ఎస్ నేతలు అనుసరించిన విధానాలు తెలంగాణ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టుగా మారాయని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతలు కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు వారి హయాంలోనే కూలిపోయిందని, అటువంటి ఘోర తప్పిదాన్ని సమర్థించుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. రూ. 1.80 లక్షల కోట్లు అప్పు తెచ్చి నిర్మించిన ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్ఎస్ ఘనతేనని, ఈ ప్రాజెక్టు దేశంలోనే అతిపెద్ద కుంభకోణమని కాగ్ కూడా పేర్కొందని ఆయన గుర్తుచేశారు. ఐదేళ్లలో ఈ ప్రాజెక్టు ద్వారా వినియోగించుకుంది కేవలం 70 నుండి 80 టీఎంసీల నీరు మాత్రమేనని, కేవలం కమిషన్ల కోసమే ప్రాజెక్టు డిజైన్ మార్చారని ఆరోపించారు. కృష్ణా నదీ జలాల పంపిణీ విషయంలో కేసీఆర్, హరీశ్ రావు తెలంగాణకు తీరని అన్యాయం చేశారని మంత్రి విమర్శించారు. 2020లో కృష్ణా బోర్డు సమావేశంలో తెలంగాణకు 33 శాతం నీరు సరిపోతుందని బీఆర్ఎస్ నేతలు రాసివ్వడం వల్లే ఇవాళ ట్రిబ్యునల్ ముందు ఏపీ బలమైన వాదన వినిపిస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే తెలంగాణకు 71 శాతం వాటా కావాలని కేంద్రానికి, ట్రిబ్యునల్‌కు స్పష్టంగా తెలియజేశామని ఆయన వెల్లడించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలో కూడా ఏపీతో కుమ్మక్కై, అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేయించుకుని తెలంగాణకు ద్రోహం చేశారని మండిపడ్డారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టును పదేళ్ళు అధికారంలో ఉండి ఎందుకు పూర్తి చేయలేదని మంత్రి నిలదీశారు. కనీసం కాలువల తవ్వకం కూడా చేపట్టకుండా, ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వకుండా 90 శాతం పనులు పూర్తయ్యాయని అబద్దాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. కక్షతోనే బ్రాహ్మణ వె÷–లలెంల ప్రాజెక్టును పక్కన పెట్టారని, ఎస్సెల్బీసీ, డిండి వంటి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా నల్గొండ జిల్లాకు బీఆర్ఎస్ అన్యాయం చేసిందనిఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని, బీఆర్ఎస్ నేతలు చేసిన అప్పులకు నెలకు రూ. 16 వేల కోట్లు వడ్డీ కట్టాల్సి రావడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడే ముందు తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, అక్రమంగా సంపాదించిన సొమ్మును జేబుల్లో నింపుకున్నారని మంత్రి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

## కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

మొదటి పేజీ తరువాయి
పాలమూరు, ఎస్ఎల్‌బీసీని బీఆర్ఎస్ పూర్తి చేస్తుంటే ఎవరైనా అడ్డుకున్నారా అని
ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద ఏటా రూ.16వేల కోట్లు చెల్లిస్తున్నాం. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు పూర్తిగా రాలేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రూ.5 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండానే పాలమూరు ప్రజలకు అన్యాయం చేశారని ఉత్తమ్ విమర్శించారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరేన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు సోమవారంపెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. ఈ సందర్భంగా గుంపుల, అడవి సోమనపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలను పరిశీలించారు. ఈ ఘటనపై అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంపుల, అడవి సోమనిపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించామని తెలిపారు. ఈ పనులను నాసిరకంగా, నాణ్యతలేమితో నిర్మించినా లేదా ఎవరైనా కావాలనే ధ్వంసం చేసినట్లు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని తమ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని అన్నారు. ఈ విచారణను వేగవంతం చేసి బాధ్యులను గుర్తించాలని ఇప్పటికే విజిలెన్స్ అధికారులను ఆదేశించామని అన్నారు. రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఊపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. 'నీటి వాటాలో 71 శాతం మాకు 29శాతం ఏపీకి ఇవ్వాలని మేము పోరాడుతున్నాం. 17 జనవరి 2024, ఫిబ్రవరిలో కేఆర్ఎంబీకి లేఖ ఇచ్చాం. ఇరిగేషన్ కాంట్రాక్టర్ల లిస్ట్ తీయండి. కేసీఆర్ హయంలో లాగా ఏపీ కాంట్రాక్టర్లకు మేము ఇచ్చామా..? హరీశ్‌రావు పేరు మార్చుకుని గోబెల్స్ అని పెట్టుకోవాలి. కాళేశ్వరం విషయంలో పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి. తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్. కాళేశ్వరం నుంచి గత ఐదేళ్లలో 70 టీఎంసీల నీళ్లను మాత్రమే ఉపయోగించారు. హరీశ్‌రావు అతి తెలివితేటలు వాడటం ప్రజలు గమనిస్తున్నారు. కృష్ణా జలాల విషయంలో 2014 నుంచి 2020 వరకు జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీల్లో కేసీఆర్ సంతకాలు పెట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు.

## స్పీకర్ అయ్యాక మాట్లాడడం తగ్గింది

ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు తన రాజకీయ జీవితం, స్పీకర్ బాధ్యతలు, సైబర్ నేరాలు, యువత పాత్రపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కృష్ణాజిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. స్పీకర్ కావడానికి ముందు తాను ఎక్కువగా మాట్లాడే వాడినని, స్పీకర్ అయిన తర్వాత మాత్రం నోటికి ఎ÷–లాస్టర్ వేసినట్టయ్యిందని వ్యాఖ్యానించారు. సభలో కూర్చుని ఆదేశాలు ఇవ్వడం తప్ప గత రెండేళ్లుగా మాట్లాడే అవకాశం లేదని అన్నారు. స్పీకర్ పదవి చాలా బాధ్యతాయుతమైనదని, నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇక, టెక్నాలజీ పెరుగుతున్నందుకు సంతోషమే కానీ, అదే స్థాయిలో నేరాలు కూడా పెరుగుతున్నాయని అయ్యన్న పాత్రుడు ఆందోళన వ్యక్తం చేశారు. మనకు తెలియకుండానే బ్యాంక్ ఖాతాల్లోని డబ్బు మాయం అవుతోందని, సైబర్ నేరాలు తీవ్ర స్థాయికి చేరాయని చెప్పారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం కూడా చాలా సీరియస్‌గా ఉందని వెల్లడించారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయనతో కలిసి ఈ కాలేజీకి వచ్చిన సందర్భాన్ని గుర్తు చేసుకున్న అయ్యన్న పాత్రుడు.. సైబర్ క్రైమ్‌ను అరికట్టేందుకు ఇలాంటి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం కాలేజీ యాజమాన్యం చేసిన మంచి పని అని ప్రశంసించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి టెక్నాలజీ అరుదని, సైబర్ క్రైమ్‌పై మొదటిసారి ఈ స్థాయిలో టెక్నాలజీని ఇక్కడ తీసుకువచ్చారని అన్నారు. ఈ విభాగం కోసం కేవీ రావు రూ.1 కోటి 37 లక్షలు విరాళంగా ఇవ్వడం
అభినందనీయమని పేర్కొన్నారు. ప్రస్తుతం డిజిటల్ వినియోగం భారీగా పెరిగిందని, అందుకు అనుగుణంగా పోలీస్ శాఖకు టెక్నాలజీపై పూర్తి అవగాహన ఉండాలని స్పష్టం చేశారు. టెక్నాలజీ తెలియకపోతే సైబర్ నేరాలను అదుపు చేయడం కష్టమని, పోలీసులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. అలాగే, సైబర్ క్రైమ్‌పై ప్రభుత్వం భారీ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. సైబర్ టెక్నాలజీ చదువుకున్న విద్యార్థులకు భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉంటాయని అన్నారు. తాను మొదట రాజకీయాల్లోకి రావాలని అనుకోలేదని అయ్యన్న పాత్రుడు తెలిపారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన తర్వాత ఆయన కార్యాలయం నుంచి ఫోన్ వచ్చిందని, ఎన్టీఆర్‌ను కలిసిన తరువాత ఎమ్మెల్యే టికెట్ ఇస్తున్నామని చెప్పారని వివరించారు. వయసు సరిపోలేదని మొదట తటపటాయించినా, ఎన్టీఆర్ ప్రోత్సాహంతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని చెప్పారు. ఎన్టీఆర్ దయవల్ల 8 సార్లు ఎమ్మెల్యేగా, 6 సార్లు మంత్రిగా పనిచేశానని, ఇప్పుడు స్పీకర్‌గా ఉన్నానని అన్నారు. ప్రస్తుతం రాజకీయాలు కొంత మేర భ్రష్టుపట్టాయని వ్యాఖ్యానించిన అయ్యన్న పాత్రుడు, యువకులు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. యువత తీసుకునే నిర్ణయాలు న్యాయంగా, వేగంగా ఉంటాయని చెప్పారు. ఇటీవల నిర్వహించిన మాక్ అసెంబ్లీని ప్రస్తావిస్తూ, చిన్న పిల్లలు ఎమ్మెల్యేలు, మంత్రులుగా పాత్రలు పోషించారని, వారు తమకంటే కూడా చాలా బాగా వ్యవహరించారని అన్నారు. చిన్న వయసులోనే ఇంత ప్రతిభ కనబరుస్తున్న పిల్లలను ప్రోత్సహిస్తే భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు.

## వీసా ప్రక్రియ విశ్వసనీయత పెంచే యత్నం

అమెరికా దౌత్య కార్యాలయం హెచ్–1, హెచ్–4 వీసా దరఖాస్తుదారుల కోసం గ్లోబల్ అలర్ట్ జారీ చేసింది. డిసెంబర్ 15 నుంచి 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్' వీసా స్క్రీనింగ్‌లో భాగంగా దరఖాస్తుదారుల ఆన్‌లైన్ ప్రెజెన్స్ అంటే సోషల్ మీడియా, డిజిటల్ యాక్టివిటీ సమీక్ష పరిధిని విస్తరించినట్లు వెల్లడించింది. ఈ కొత్త విధానం అన్ని దేశాలకు చెందిన దరఖాస్తుదారులకు వర్తించనుంది. ఈ చర్య వీసా కార్యక్రమం దుర్వినియోగాన్ని అరికట్టడం కోసమేనని అమెరికా దౌత్య కార్యాలయం స్పష్టం చేసింది. ఫేక్ జాబ్ ఆఫర్లు, తప్పుడు సమాచారం, మధ్యవర్తుల పాత్ర వంటి అక్రమాలను నియంత్రించడం ద్వారా అమెరికా సంస్థలు నిజమైన, అర్హత కలిగిన తాత్కాలిక విదేశీ ఉద్యోగులను నియమించుకునేలా చేయడమే లక్ష్యమని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా ఎంబసీలు, కాన్సులేట్లు వీసా దరఖాస్తులను యథావిధిగా స్వీకరిస్తూ ప్రాసెస్ చేస్తున్నాయి. అయితే ఆన్‌లైన్ సమీక్ష విస్తరణ కారణంగా అదనపు ప్రాసెసింగ్ సమయం పట్టే అవకాశం ఉందని దరఖాస్తుదారులకు ముందుగానే సూచించారు. వీసా వ్యవస్థలో మోసాలు, నకిలీ ఉద్యోగ ఆఫర్లు, తప్పుదారి పట్టించే సమాచారం వంటి అంశాలపై అమెరికా గత కొంతకాలంగా కఠినంగా వ్యవహరిస్తోంది.

## యువతకు వేదికగా జనసేన
### 'పదవి- బాధ్యత' సమావేశంలో పవన్

మొదటి పేజీ తరువాయి
యువతకు సరైన వేదికగా మారాలనే పార్టీ పెట్టినట్లు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. యువతను రాజకీయంగా భాగస్వామ్యం చేయాలని, వారు రాజకీయంగా ఎదుగుదలకు దోహదపడాలన్న సంకల్పంతో ఉన్నామని అన్నారు. కొత్త పంథాను నమ్ముకొని అనేకమంది యువత నక్సల్స్‌లో చేరారని, సిద్ధాంతాలను వదల్లేక వేలాది మంది చనిపోయారని అన్నారు. ఐడియాలజీ సరైంది కాకపోతే అనేక ఇబ్బందులు వస్తాయన్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో జనసేన నిర్వహించిన 'పదవి– బాధ్యత' సమావేశంలో పవన్ మాట్లాడారు. ఎన్నికల్లో ఓడిపోయినా పార్టీ కోసం బలంగా నిలబడ్డారని అందుకే మీ అందరికీ పదవులు వచ్చాయన్నారు. అందరూ కలిస్తేనే సమాజం తయారైందని తెలుసుకోవాలన్నారు. కూర్చోబెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం వృథా. ప్రతి వంద కిలోమీటర్లకు మన భాష, అలవాట్లు, ఆచారాలు మారిపోతున్నాయి. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అనేక చర్యలు చేపడుతున్నాం. దురాశతో పర్యావరణానికి తీవ్రంగా నష్టం చేస్తున్నాం. పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి జరగాలని కోరుతున్నాం. మనం ఏం పని చేసినా రాజ్యాంగానికి లోబడే పని చేయాలని పవన్ పేర్కొన్నారు. జనసేన నిస్వార్థ రాజకీయాలతో కూటమిలో భాగమై, ప్రజలకు సేవ చేస్తోందన్నారు.

## గ్లోబల్ సమ్మిట్‌తో పెరిగిన ప్రతిష్ట

మొదటి పేజీ తరువాయి
ఇప్పుడు మేము కుదుర్చుకున్న ప్రతి ఒప్పందాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు పక్కాగా ఫాలో–అప్ చేస్తున్నాం' అని స్పష్టం చేశారు. ఈ పెట్టుబడుల ద్వారా 1.40 లక్షల మందికి ప్రత్యక్షంగా, మరో 2 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
హైదరాబాద్ త్వరలోనే ప్రపంచానికే 'జీసీసీ క్యాపిటల్' కాబోతోందని మంత్రి ప్రకటించారు. గడిచిన ఏడాది కాలంలోనే 75 అంతర్జాతీయ స్థాయి గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను రాష్ట్రానికి తీసుకువచ్చామని వెల్లడించారు. ఐటీ, ఏరోస్పేస్, వ్యాక్సిన్ తయారీ రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా ఉందని, ప్రపంచానికి అవసరమైన మూడు వంతుల వ్యాక్సిన్లు ఇక్కడి నుంచే ఎగుమతి అవుతున్నాయని గుర్తుచేశారు. వ్యాపార సంస్కరణల అమలులో కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ అవార్డు అందుకోవడం మా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. వరంగల్ టెక్స్‌టైల్ పార్క్ బీఆర్ఎస్ పేటెంట్ అని చెప్పుకోవడంపై మంత్రి స్పందిస్తూ.. రక్షణ రంగంలో అలాగే ఐటీ , మ్యానిఫ్యాక్చరింగ్ రంగాలకు పునాది వేసింది కాంగ్రెస్ పార్టీయే. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ పనులు అసంపూర్తిగా ఉంటే, సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సందర్శించి నిధులు కేటాయించి పనులు పూర్తి చేయించారు. పీఎం మిత్ర పథకం కింద కేంద్రం నుండి 30 కోట్ల నిధులు తెచ్చింది మేమని వివరించారు. బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి మంత్రి ఘాటు వ్యాఖ్యలు చేస్తూ.. మీరు హైప్
లో ఉన్నారు.. మేము ప్రజల్లో హోప్ క్రియేట్ చేస్తున్నాం అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న 'గేట్ పాస్' కల్చర్‌ను రద్దు చేశామని, అందరినీ కలుపుకుని పారిశ్రామికాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. కేవలం పరిశ్రమలు తేవడమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి దక్కేలా ఐటీఐ లను ఏటీసీ లుగా మార్చామని మంత్రి తెలిపారు. ఎంఎస్ఎంఈల కోసం కొత్త పాలసీని తీసుకువచ్చామని, పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని నింపుతూ కక్షసాధింపులు లేని పాలనను అందిస్తున్నామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. రాబోయే మూడేళ్లలో మరిన్ని భారీ పెట్టుబడులను ఆకర్షించి తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ పారిశ్రామిక రాష్ట్రంగా నిలబెడతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# తనుగుల గ్రామ పంచాయితీ నూతన పాలకవర్గానికి ఘన సన్మానం

**- గ్రామాభివృద్ధికి పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయాలి - జక్కే వీరస్వామిగౌడ్**

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 22**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామ పంచాయితీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ సర్వాయిపాపన్న మోకుదెబ్బ, గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపకుడు జక్కే వీరస్వామిగౌడ్ ఘనంగా సన్మానించారు. తన స్వగ్రామమైన తనుగులలో నూతన సర్పంచ్‌గా ఎన్నికైన జక్కే కిరణ్ గౌడ్‌తో పాటు ఉప సర్పంచ్ అంబాల సరిత రజినీకాంత్, వార్డు సభ్యులను



శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. గ్రామ ప్రజల ఆశీస్సులతో పాలకవర్గం బాధ్యతలు స్వీకరించడం ఆనందకరమని ఈ సందర్భంగా వీరస్వామిగౌడ్ పేర్కొన్నారు.
సన్మాన కార్యక్రమంలో జక్కే వీరస్వామిగౌడ్ మాట్లాడుతూ గెలుపు%-%ఓటములు ప్రజాస్వామ్యంలో సహజమని, గ్రామ ప్రజలు ఇచ్చిన తీర్పును అందరూ గౌరవించాలని సూచించారు. రాజకీయ భేదాలను పక్కన పెట్టి పార్టీలకు అతీతంగా



అందరూ కలిసి పనిచేస్తేనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. తనుగుల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నూతన పాలకవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు.
ప్రస్తుత రోజుల్లో రాజకీయాలు కొంతవరకు కలుషితమవుతున్నాయని, దీనిని యువత గమనించాలని అన్నారు. ఓటు అనేది ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ఉన్న వ్యక్తిగత స్వేచ్ఛ అని, దాన్ని విలువైన ఆయుధంగా భావించాలని తెలిపారు. డబ్బుకు ఓటు అమ్ముకునే పరిస్థితి మారాలని, ప్రజలు ఆలోచించి, మంచి నాయకులను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకున్నప్పుడే గ్రామం, సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని హితవు పలికారు.
మంచి నాయకత్వం ఏర్పడితేనే గ్రామాల్లో మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు సక్రమంగా అమలవుతాయని, నూతన పాలకవర్గం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నిజాయితీగా సేవ చేయాలని వీరస్వామిగౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గౌడ సంఘ నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. తనుగుల గ్రామ అభివృద్ధికి ఈ పాలకవర్గం కొత్త దిశ చూపుతుందన్న ఆశాభావాన్ని గ్రామస్తులు వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో AR SI ఇంటెలిజెన్స్ మృతి

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**




రోడ్డు ప్రమాదంలో ఏఆర్ ఎస్ఐ ఇంటెలిజెన్స్ మృతి..మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నారపల్లిలో సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఖైరతాబాద్‌లోని ఇంటెలిజెన్స్‌లో ఏఆర్ ఎస్ఐగా పనిచేస్తున్న జగ్గాన్ని రఘుపతి (59) ద్విచక్రవాహనంపై వెళ్తుండగా, వెనుక నుండి టిప్పర్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనపై మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి, టిప్పర్ డ్రైవర్ లింగయ్యను అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం, టిప్పర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య అరెస్ట్..ఘోరం..

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**



భర్త హత్య కేసులో భార్య అరెస్ట్: ప్రియుడితో కలిసి ఘోరం
మేడిపల్లిలో దారుణం చోటుచేసుకుంది. ప్రియుడితో కలిసి భర్తకు ఆహారంలో విషం కలిపి హత్య చేసిన భార్య పూర్ణిమను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నెల 11న లెక్చరర్ అశోక్ ఇంట్లోనే హత్యకు గురయ్యారు. గుండెపోటుతో మరణించాడని భార్య పోలీసులను నమ్మించే ప్రయత్నం చేసింది. అయితే, పోస్టుమార్టం రిపోర్టులో విషప్రయోగం జరిగినట్లు నిర్ధారణ కావడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. పూర్ణిమ తన ఇంట్లోనే ప్లే స్కూల్ నడుపుతున్నట్లు తెలిసింది.

# ట్రైనీ విద్యార్థుల నైపుణ్యం ప్రశంసనీయం

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 22**

జమ్మికుంట కెవికె సందర్శనలో సృజనాత్మకతను చాటిన శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులు
నమూనా చిత్రపటంతో ఆకట్టుకున్న యువత %-% హర్షం వ్యక్తం చేసిన ప్రజలు
జమ్మికుంట పట్టణంలోని ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) ను హన్మకొండ శ్రీ చైతన్య కళాశాల ట్రైనీ విద్యార్థులు సోమవారం సందర్శించారు. శిక్షణలో భాగంగా నిర్వహించిన ఈ అధ్యయన పర్యటన విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాన్ని వెలికి తీసింది.
కెవికె కార్యకలాపాలపై అవగాహన
ఈ సందర్భంగా విద్యార్థులు కృషి విజ్ఞాన కేంద్రంలో అమలవుతున్న వ్యవసాయ ఆధునిక పద్ధతులు, రైతులకు




అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, పరిశోధనా విధానాలు తదితర అంశాలపై అవగాహన పొందారు. వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలు విద్యార్థులపై విశేష ప్రభావం చూపించాయి.
మోత్కులగూడెంలో జమ్మికుంట నమూనా చిత్రపటం
మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామంలో విద్యార్థులు జమ్మికుంట పట్టణ నమూనా చిత్రపటం (మోడల్ డ్రాయింగ్/డిజైన్) ను రూపొందించారు. పట్టణ అభివృద్ధి, రహదారులు, హరిత ప్రదేశాలు, ప్రజావసర మౌలిక వసతులను ప్రతిబింబించేలా రూపొందించిన ఈ నమూనా చిత్రపటం అందరి దృష్టిని ఆకర్షించింది.
ప్రజల హర్షాతిరేకం
విద్యార్థుల చేతుల మీదుగా రూపుదిద్దుకున్న నమూనా చిత్రపటాన్ని చూసిన గ్రామస్తులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. యువతలో ఇంతటి ఆలోచనా శక్తి, కళాత్మకత ఉండడం ఆనందకరమని కొనియాడారు. గ్రామాభివృద్ధిపై విద్యార్థులు చూపిన అవగాహన అందరినీ ఆశ్చర్యపరిచింది.
సృజనాత్మకతకు ప్రశంసలు
విద్యార్థుల సృజనాత్మకతను, నైపుణ్యాన్ని ప్రశంసిస్తూ సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ మాట్లాడుతూ,
"ఈ తరహా శిక్షణా పర్యటనలు విద్యార్థుల ఆలోచనలను విస్తరింపజేస్తాయి. సమాజానికి ఉపయోగపడే దృక్పథం యువతలో పెంపొందుతుంది"
అని అభినందించారు.
విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం
ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, బాధ్యతాభావం, సమాజంపై అవగాహన మరింత పెరిగిందని కళాశాల అధ్యాపకులు తెలిపారు. పుస్తక జ్ఞానంతో పాటు ప్రాయోగిక అనుభవం అవసరమని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులను భవిష్యత్‌కు సిద్ధం చేస్తాయని పేర్కొన్నారు.
భవిష్యత్‌కు దారి చూపిన కార్యక్రమం
ఈ అధ్యయన పర్యటన విద్యార్థులకు మాత్రమే కాకుండా గ్రామస్తులకు కూడా ప్రేరణనిచ్చిందని పలువురు అభిప్రాయపడ్డారు. యువత ఆలోచనలు గ్రామ, పట్టణ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయని స్పష్టం చేశారు.

# అయిలాపూర్ గ్రామ సర్పంచ్‌గా రామకృష్ణ ప్రమాణ స్వీకారం

**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం ప్రతినిధి**

అయిలాపూర్ గ్రామ సర్పంచ్‌గా రామకృష్ణ ప్రమాణ స్వీకారం
జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం అయిలాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్‌గా ద్యావన పెల్లి రామకృష్ణ, ఉపసర్పంచ్‌గా వనపర్తి సౌమ్య, 14 వార్డు సభ్యులు సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సెక్రటరీ పాతర్ల నవీన్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణా రావు, గ్రామస్తులు, యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు. నూతన సర్పంచ్ రామకృష్ణ గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, గ్రామ పాలనపై దృష్టి సారిస్తానని, పారదర్శక పాలన అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్తులు నూతన పాలకవర్గాన్ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# మంగల్పర్తి సర్పంచ్ బాలయ్య గారి సంధ్య రామకృష్ణ రావు

**- ఉపసర్పంచ్ గట్టి కింది చంద్రయ్య**
**- 10 మంది వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం**
**- మరోసారి అవకాశం ఇచ్చారు గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాను**
**- సర్పంచ్ సంధ్య రామకృష్ణారావు**

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట డిసెంబర్ 22**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం, మంగళపర్తి గ్రామ సర్పంచ్ గా తాను గతంలో ఐదు సంవత్సరాలు సర్పంచ్ గా పరిపాలన చేశానని గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేయడంతోనే కాంగ్రెస్ ప్రభుత్వంలో రిజర్వేషన్ల పర్వంతో మహిళలకు రావడంతో తన సతీమణిని బరిలో ఉంచానని తాను సర్పంచ్ గా ఉన్నప్పుడు మంగళపర్తి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి పరిచారని అదే విధంగా



మరోసారి ఆయననే ఉంటే మంగలపర్తి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేస్తారని ఉద్దేశంతోనే ఏకగ్రీవంగా ఎన్నుకొని సోమవారం నాడు ప్రమాణస్వీకారం చేయడం జరిగిందని ఏకగ్రీవ సర్పంచ్ సంధ్య రామకృష్ణారావు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాను చేసిన అభివృద్ధి పనులను గుర్తించి మళ్లీ ఆయన ఏకగ్రీవంగా ఎన్నుకున్న మంగళపర్తిగ్రామ ప్రజలకు మరింత రుణపడి ఉన్నానేమోనే సంకల్పంతో గ్రామ అభివృద్ధి కోసం తాను ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న తాను తీర్చడానికి తన సొంత ఖర్చులైనా పెట్టి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని గతంలో సర్పంచ్ పదవి కాలనుసారం నిరుపేద ప్రజలకు ఎటువంటి బాధలు శుభకార్యాలు అశుభకార్యాలకు తన సొంత ఖర్చుతో ఎంతో కొంత సహాయం చేశానని ఆ సహాయమే మళ్లీ మమ్మల్ని సర్పంచ్ గా ఏక గ్రీవం చేయడం అంటే మాటలు కాదు అని నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన సాగుతుందని అదే పార్టీలో ఉంటూ పార్టీ పరువు ప్రతిష్టలు కాపాడుకుంటూ గ్రామ అభివృద్ధి కోసమే తాను పాటుపడి ఉంటానని మా తోటి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గ్రామ ప్రజలుకూడా వారి సహకారం కూడా ఉంటే గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశలోకి తీసుకు వెళ్లడమే నిరంతర కృషి చేస్తామని గ్రామంలోని మురికి కాలువలు వీధిలైట్లు రహదారులు సిసి రోడ్లు ఎన్నో పనులు చేస్తామని మంగల్పర్తి గ్రామ అభివృద్ధి చేయడమే తన కర్తవంగా భావించి అందరి మన్ననాలతో తాను ముందుకు వెళ్లి ప్రభుత్వము నుండి మన గ్రామ పంచాయతీకి రావలసినటువంటి అభివృద్ధి పనులను వచ్చే విధంగానే తాను కృషి చేస్తాననిసదా మీ శ్రేయస్సు కోరే మీ మంగళపర్తి సర్పంచ్ సంధ్య రామకృష్ణ రావు అని ఆయన తెలియజేశారు

# అయిలాపూర్ యువతకు క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధికి లక్ష విరాళం



**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం ప్రతినిధి**

అయిలాపూర్ యువతకు క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధికి లక్ష విరాళం
జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో యువతకు క్రీడల ప్రోత్సాహం కోసం క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధికి నిమిషకవి నవీన్ లక్ష రూపాయల విరాళాన్ని సర్పంచ్‌కు అందజేశారు. ఈ విరాళం క్రీడా సదుపాయాల అభివృద్ధికి ఉపయోగపడుతుందని, యువతకు క్రీడలపై ఆసక్తి పెంచేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ ద్యావన పెల్లి రామకృష్ణ తెలిపారు. గ్రామ యువజన సంఘాలు, అయిలాపూర్ క్రికెట్ క్లబ్ (ACC) సభ్యులు నవీన్‌ను సన్మానించారు.




# రామానుజన్ జయంతి: గణిత దినోత్సవ వేడుకల్లో విద్యార్థుల ప్రతిభ

**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం ప్రతినిధి**

రామానుజన్ జయంతి: గణిత దినోత్సవ వేడుకల్లో విద్యార్థుల ప్రతిభ
జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని భీమునిదుబ్బ ప్రాంతంలో గల సాయి జీనియస్ హై స్కూల్లో సోమవారం గణితశాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గణితశాస్త్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణితశాస్త్రానికి సంబంధించిన చిత్రాలు, నమూనాలను ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీ చౌకి రమేష్ రామానుజన్ జీవితం, గణితశాస్త్ర అభివృద్ధికి ఆయన చేసిన కృషిని వివరించారు. గణితాన్ని సులభంగా నేర్చుకోవడానికి సూచనలు చేశారు. గణిత నమూనాల ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ శ్రీమతి చౌకి సుధ విద్యార్థులు ఇంజినీర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. గణిత ఉపాధ్యాయులను సత్కరించారు.

# అయిలాపూర్ అమ్మవారి గుడి వద్ద - నూతన రిగ్గు మోటార్ ఏర్పాటు



**ొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం ప్రతినిధి**

అయిలాపూర్ గ్రామంలో అమ్మవారి గుడి వద్ద నూతన రిగ్గు మోటార్ ఏర్పాటు
కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన వార్డ్ సభ్యులు తమ సొంత ఖర్చులతో అమ్మవారి గుడి (శుక్రవారం మఠ్రి) వద్ద నూతన రిగ్గు మోటార్‌ను ఏర్పాటు చేయించారు. నూతన సర్పంచ్ ద్యావనపెల్లి రామకృష్ణ, ఉప సర్పంచ్ వనపర్తి సౌమ్య, వార్డు సభ్యుల సమక్షంలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. భక్తుల సౌకర్యార్థం గుడి వద్ద నీటి ట్యాంక్ నిర్మాణానికి తాటికొండ విశాల్ ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజయ్య, యువజన సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కోరుట్ల వెంకటేశ్వర స్వామి ఆలయంలో - ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం ప్రతినిధి**



కోరుట్ల వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా
జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని అతి పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఆలయ అర్చకులు బీరునంది నరసింహ మూర్తి ఆధ్వర్యంలో కుండలో పాలు చిలికి వెన్న తయారు చేసి స్వామి వారికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం భక్తులు కూడా వెన్న చిలికే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకుల కుమార్తె ఆముక్తమల్యాదా భక్తులకు తిరుప్పావై దివ్య ప్రబంధాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు, ధర్మకర్తలు, జూనియర్ అసిస్టెంట్, భక్తులు పాల్గొన్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం డిసెంబర్ 23 2025

# అక్రిడిటేషన్ జీవో జారీ చేసిన ప్రభుత్వం.

**కరపత్రం ప్రతినిధి హైదరాబాదు**
**డిసెంబర్ 22,2025**

రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఇచ్చే మీడియా అక్రెడిటేషన్ కార్డుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2016 నాటి పాత నిబంధనలను రద్దు చేస్తూ, 'తెలంగాణ మీడియా అక్రెడిటేషన్ రూల్స్-2025'ను ఖరారు చేస్తూ ప్రభుత్వం జీవో (252) జారీ చేసింది.

**కొత్త నిబంధనల ముఖ్యాంశాలు:**

**1. అక్రెడిటేషన్ కమిటీల కాలపరిమితి:**
రాష్ట్ర స్థాయి , జిల్లా స్థాయి అక్రెడిటేషన్ కమిటీల పదవీ కాలం రెండేళ్లుగా నిర్ణయించారు. కొత్త కమిటీలు ఏర్పాటయ్యే వరకు పాతవే కొనసాగుతాయి.

**2. అక్రెడిటేషన్ కార్డు, మీడియా కార్డు:**

» **అక్రెడిటేషన్ కార్డు: ఇది ప్రభుత్వ సమాచారాన్ని సేకరించేందుకు రిపోర్టర్లకు గుర్తింపుగా ఉపయోగపడుతుంది.**

» **మీడియా కార్డు: డెస్క్ జర్నలిస్టులకు ఇచ్చే ఈ కార్డులు కేవలం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనం పొందేందుకు మాత్రమే పనికివస్తాయి.**

**3. డిజిటల్ మీడియాకు తొలిసారి నిబంధనలు:**

డిజిటల్ న్యూస్ మీడియాకు అక్రెడిటేషన్ ఇవ్వాలంటే సదరు వెబ్‌సైట్‌కు గత ఆరు నెలల్లో నెలకు కనీసం 5 లక్షల మంది విజిటర్స్ ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ మీడియా కేటగిరీలో గరిష్టంగా 10 కార్డులు మాత్రమే ఇస్తారు.

**4. ఎలిజిబిలిటీ క్రైటీరియా:**

» **న్యూస్ పేపర్లు: కనీసం 2,000 ప్రతులు పంపిణీ అవుతున్న దినపత్రికలే అక్రెడిటేషన్‌కు అర్హులు. పి ఆర్ జి ఐ రిజిస్ట్రేషన్ తప్పనిసరి.**

» **ఎలక్ట్రానిక్ మీడియా: శాటిలైట్ ఛానళు 50% వార్తా కంటెంట్‌ను కలిగి ఉండాలి. లోకల్ కేబుల్ ఛానళ్లు రోజుకు కనీసం 3 బులెటిన్లు టెలికాస్ట్ చేయాలి.**

» **జర్నలిస్టుల అర్హత: స్టేట్ లెవల్ అక్రెడిటేషన్ కోసం డిగ్రీ విద్యార్హత లేదా ఐదేళ్ల అనుభవం ఉండాలి.**

**- నియోజకవర్గ, మండల స్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి.**

**5. ఫ్రీలాన్స్ & వెటరన్ జర్నలిస్టులు:**
15 ఏళ్ల అనుభవం ఉన్న ఫ్రీలాన్సర్లు, 30 ఏళ్ల అనుభవంతో పాటు 58 ఏళ్లు నిండిన వెటరన్ జర్నలిస్టులు కూడా కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చు.

**కమిటీల నిర్మాణం:**

» **రాష్ట్ర కమిటీ మీడియా అకాడమీ చైర్మన్ చైర్మన్‌గా, ఐఅండ్‌పిఆర్ కమిషనర్ కో-చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఇందులో వివిధ జర్నలిస్ట్ యూనియన్ల ప్రతినిధులు, పీసీఐ సభ్యులు ఉంటారు.**

» **జిల్లా కమిటీ (DMAC): జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, డీపీఆర్వో మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.**

**నిబంధనల ఉల్లంఘన జరిగితే:**
అక్రెడిటేషన్ కార్డులను దుర్వినియోగం చేసినా, తప్పుడు సమాచారం ఇచ్చినా లేదా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా కార్డులను రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. పోగొట్టుకున్న కార్డుల స్థానంలో డూప్లికేట్ కార్డు కోసం రూ.250 చెల్లించాల్సి ఉంటుంది.

# జనవరి తర్వాతే ఎన్నికలు!

**కరపత్రం ప్రతినిధి హైదరాబాదు.**
**డిసెంబర్ 22, 2025**

» **వచ్చేనెల చివరి వరకు ఎలాంటి ఎలక్షన్స్ ఉండవు!**
» **వచ్చే నెల మొత్తం ఓటరు జాబితా సవరించే అవకాశం**
» **అది పూర్తయ్యే వరకు ఎన్నికలు సాధ్యం కాదని స్పష్టీకరణ**
» **గతంలో నమోదైన కోర్టు కేసులతో ఎలక్షన్ కమిషన్ అప్రమత్తం**
» **జులైలో చివరి సారిగా ఓటరు జాబితా సవరణ**
» **ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎలక్షన్స్ కోసం నేతల ఎదురుచూపులు**

పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎలక్షన్స్ కోసం నేతలు ఎదురుచూస్తున్నారు. త్వరలోనే ఎన్నికలు జరుగు తాయని అందరూ భావిస్తున్నారు. కానీ, జనవరి చివరి వరకు ఎలాంటి ఎలక్షన్స్ నిర్వహించే అవకాశం లేదని రాష్ట్ర ఎన్నికల అధికారులు సంకేతాలు ఇస్తున్నారు. ఓటరు జాబితా సవరణకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతున్నది. కేంద్ర ఎన్నికల సంఘం జనవరి మొదటి వారంలో విడుదల చేసే ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకొని ఓటరు లిస్టును తయారు చేయాలని స్టేట్ ఎలక్షన్ కమిషన్ నిర్ణయించింది. దీని ఆధా రంగానే ఆఫీసర్లు ముందుకెళ్తున్నారు. అప్పటి వరకు ఎలాంటి ఎన్నికలూ నిర్వహించే అవకాశంలేదని చెబుతున్నారు. చట్ట పరంగా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాల్సి ఉంటుందని, లేని పక్షంలో కోర్టు కేసులను ఎదుర్కోవాల్సి ఉంటుందనే ఉద్దేశంతో అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

**మున్సిపాలిటీల్లోనూ సవరణ**

మున్సిపాలిటీల్లోనూ ఓటరు జాబితాను సవరిం చాల్సి ఉంది. అయితే ప్రభుత్వం నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఇంత వరకు వార్డుల విభజన వివరాలు పంపించలేదని తెలిసింది. వార్డుల విభజన పూర్తయినట్టు సమాచారం అందిస్తే కానీ ఎన్నికల సంఘం వార్డుల వారీగా ఓటరు జాబితాను తయారు చేసేందుకు అవకాశంఉంటుంది

**జులైలో చివరి సారిగా ఓటరు జాబితా సవరణ**

గత జులై నెలలో రాష్ట్ర ఎన్నికల సంఘం చివరి సారిగా ఓటరు జాబితాను సవరించింది. ఆ తర్వాత సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. తిరిగి కోర్టు ఆదేశాలతో జులైలో ఓటరు జాబితా తయారు చేసిన తర్వాత డిసెంబర్లో ఎన్నికలు నిర్వహిం చారు. ఈ మధ్య పేరు నమోదు చేసుకున్న వారికి ఓటు హక్కు కల్పించాల్సి ఉంది. ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని చట్టంలోనూ ఉంది. దీంతో కొందరు కోర్టుకు వెళ్లారు. ఇలా 50 వరకూ కేసులు నమోదయ్యాయి. ఇది ఉద్దేశ పూర్వకంగా జరగకపోయినా సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడం, కోర్టు ఆదేశాలతో నోటిఫికేషన్ రద్దు కావడం, సర్పం చ్ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటరు జాబితా సవరించడం సాధ్యం కాలేదు. ఈసారి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో అలాంటి పొరపాట్లు జరగ కుండా అధికారులు జాగ్రత్తలు తీసు కుంటున్నారు.

నోటిఫికేషన్ రద్దు కావడం, ఆ తర్వాత పంచాయతీ ఎన్నికలు నిర్వహించడంతో ఓటరు జాబితాను సవరించడం సాధ్యం కాలేదు. 2026 జనవరి మొదటి వారంలో కేంద్ర ఎన్నికల సంఘం తాజా ఓటరు జాబితాను ప్రకటిం చగానే ఆ జాబితా ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కోరనుంది. అక్కడి నుంచి వచ్చేందుకు కొంత సమయం పడుతుందని, ఆ తర్వాత సవరణకు షెడ్యూల్ ప్రకటిస్తారని సమాచారం. ఇలా జనవరి మూడో వారం వరకు ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిసింది. ఓటరు జాబితా సవరణ తర్వాతే పోలింగ్ స్టేషన్లను ఖరారు చేయనున్నారు.

**జాబితా సవరిస్తేనే ఎలక్షన్స్..**

ఓటరు జాబితా సవరించకుండా ఎన్నికలు నిర్వహించడం సాధ్యం ఎ న్నికల అధికారులు స్పష్టం చేస్తున్నా రు. ఒక వేళ ఎలక్షన్స్ నిర్వహిస్తే కో ర్టుల ద్వారా ఇబ్బందులు ఎదురవుతా యని, చట్ట పరంగానూ ఇక్కట్లు ఉం టాయని ఆఫీసర్లు స్పష్టం చేస్తున్నారు.

# తెలంగాణలో పది లక్షల జనాభాకు 150 వైద్య సీట్లు

**కరపత్రం ప్రతినిధిహైదరాబాద్ డిసెంబర్ 22,2025**
**జాతీయ సగటుకన్నా ఇది రెట్టింపు**

**పార్లమెంటు స్టాండింగ్ కమిటీ నివేదిక వెల్లడి**
దేశంలో పది లక్షల జనాభాకు సగటున 75 ఎంబీబీఎస్ సీట్లు ఉండగా..దీనికి రెట్టింపు సంఖ్యలో తెలంగాణలో ప్రతి పది లక్షల జనాభాకు 150 వైద్యవిద్య సీట్లు ఉన్నాయని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇటీవలే రాజ్యసభకు అందజేసిన నివేదికలో వెల్లడించింది. తెలంగాణతో పాటు, కర్ణాటక, తమిళనాడువంటి రాష్ట్రాల్లో జాతీయ సగటుకన్నా రెట్టింపు సంఖ్యలో సీట్లు ఉండగా..కొన్ని రాష్ట్రాల్లో పది లక్షల జనాభాకు కేవలం 50 సీట్లే ఉన్నాయని, ముఖ్యంగా బిహార్‌లో మిలియన్ జనాభాకు కేవలం 21 సీట్లు మాత్రమే ఉండటం సరైన విధానం కాదని కమిటీ స్పష్టం చేసింది. తక్కువ సీట్లు ఉన్న రాష్ట్రాల్లోనే కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు 'జాతీయ వైద్య కమిషన్' (ఎన్ఎంసీ) ప్రాధాన్యత ఇవ్వాలంది. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి ఇప్పట్లో కొత్త యూజీ వైద్య కళాశాలలు వచ్చే అవకాశం లేదని ఈ నివేదిక చెబుతోంది.


**వైద్యులకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి**


ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖలో తీసుకురావాల్సిన సంస్కరణలపై 2024 ఫిబ్రవరి 9న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తన 157వ నివేదికను పార్లమెంటులో ప్రవేశపెట్టింది. ఇందులో 35 సిఫార్సులు చేయగా వీటిల్లో 16 సిఫార్సులను ఆమోదించి తాజాగా కమిటీ 167వ నివేదికలో వెల్లడించింది. అందులో ముఖ్యమైనవి కొన్ని..
దేశవ్యాప్తంగా వైద్యులకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేసి వారికి అవసరమైన నైపుణ్యాలపై శిక్షణనివ్వాలి. ఎంబీబీఎస్ కళాశాలల్లో 250 వరకు సీట్లు గరిష్ఠంగా ఉండేవి. 50 నుంచి 150 వరకు మాత్రమే సీట్లు అందుబాటులో ఉండాలి. దీని వల్ల వైద్యవిద్య నాణ్యత మెరుగుపడుతుంది.


పేద విద్యార్థులకు వైద్యవిద్యను చేరువ చేసేందుకు బోధనాసుపత్రుల్లో పబ్లిక్ ప్రైవేటు పార్టనర్‌షిప్(పీపీపీ) విధానంలో వారికి స్కాలర్‌షిప్‌లివ్వాలి.
ఎంబీబీఎస్‌లో ఆటిట్యూడ్, కమ్యూనికేషన్ పరీక్ష పెట్టాలి. అందులో ఉత్తీర్ణులయితేనే కోర్సు చేసేందుకు అర్హులు కావాలి. వైద్య విద్య సీట్ల పెంపుతో పాటు, విద్యా ప్రమాణాల నాణ్యత, జాతీయ వైద్య కమిషన్ తీసుకొచ్చిన సంస్కరణలనూ తాజా నివేదికలో పొందుపరిచారు.

# ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

» **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**







**మంచిర్యాల జిల్లా డిసెంబర్ 22**
**కరపత్రం ప్రతినిధి:**
జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ విభాగం నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను మరింత అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం 129.25 కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయల వ్యయంతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ, ప్రజలకు మరింత చేరువలో వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా వైద్యులు, సిబ్బంది సంఖ్య పెంపొందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ విభాగం నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంతకుముందు పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను పరిశీలించారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక చేయూత అందించి మహిళలు ఆర్థిక స్వావలంబన పొందే విధంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహిళా భవన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం



**మందమర్రి, డిసెంబర్ 22 కరపత్రం ప్రతినిధి**
పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో గణిత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్ రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపల్ ఎం రమేష్ మాట్లాడుతూ, భారతీయ గణిత శాస్త్రానికి శ్రీనివాస రామానుజన్ అమూల్యమైన సేవలు అందించారని కొనియాడారు. గణిత ఉపాధ్యాయులకు విద్యార్థులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రవి, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జిలు నూకల. సునీత, తిరుమల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు
పాల్గొన్నారు.

# దేవపూర్ సిమెంట్ కార్మికులకు ఒక్కరోజు వేతనాన్ని చెల్లించాలి

**- బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22 కరపత్రం ప్రతినిధి**
జిల్లాలోని దేవపూర్ సిమెంట్ కార్మికులకు ఒక్కరోజు వేతనాన్ని చెల్లించాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ సోమవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, సర్పంచ్, వార్డు సభ్యుల రెండో విడత ఎన్నికల్లో జిల్లాలోని దేవాపూర్ సిమెంట్ కంపెనీ యజమాన్యం ఎన్నికల రోజున వేతనంతో కూడిన సెలవు దినాన్ని ప్రకటించకపోవడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దేవపూర్ సిమెంట్ కార్మికులకు ఒకరోజు వేతనాన్ని అదనంగా చెల్లించకపోతే కార్మికులతో కలిసి బహుజన సమాజ్ పార్టీ ఉద్ధమిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ దాగం శ్రీనివాస్, సామాజిక నాయకులు పెరుగు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ద్వారా 4881కేసులు పరిస్కారం.

» వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.




**హనుమకొండ డిసెంబర్ 22 కరపత్రం ప్రతినిధి**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, ఆదివారం నిర్వహించిన లోక్ ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 4881 కేసులు పరిష్కరించబడ్డాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 82 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేయాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు జారీ వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.

ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన మొత్తం కేసుల్లో కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు -700, ఈ పెట్టి కేసులు -1669, డ్రంకెన్ అండ్ డ్రైవ్ మరియు, మోటార్ వెహికల్ చట్టం కేసులు-2291, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు 61 పరిష్కారం కాగా, సైబర్ కేసులు 159 పరిష్కరించడం ద్వారా బాధితులకు సంబంధించి వివిధ బ్యాంక్ ఖాతాల్లో నిలుపుదల చేసిన 82,65,306/- రూపాయలు బాధితులకు అందజేశాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు వెలుబడించిందని తెలిపారు. అత్యధిక కేసులను పరిష్కరించిన విషయంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ 6వ స్థానంలో నిలవగా, ఎఫ్.ఐ.ఆర్ కేసుల్లో 4 స్థానం సాధించింది. రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు.

అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు.